TIMES OF VARTHA (24-04-24)f_times of varha main (13-2).qxd 4/24/2024 6:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 24 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 284 | పేజీలు 07 | వెల : 6/-


# ఈదురు గాలులకే.. కుప్పకూలిన వంతెన



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లిజిల్లాలను క లుపుతూ ఓడేడు గ్రామ సమీపంలోని మానేరు వాగుపై నిర్మిస్తున్న వంతెన సోమవారం అర్ధరాత్రి కూలిపోయింది. వి వరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య దూరభారా న్ని తగ్గిస్తూ వరంగల్‌కు రాకపోకలు సు లువుగా జరిగేలా వీలుగా 2016లో బి ఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పనులకు రూ.49 కోట్లు మంజూరు చేసింది. అప్పట్లో పనులు ప్రారంభించినా, మధ్య లో కాంట్రాక్ట్ మారడంతోపాటు నిధులు లేమి తదితర కారణాలతో నిర్మాణం ఆ లస్యమైంది. రెండవ దఫా రూ.11 కో ట్లు అంచనా పెంచి కొత్త కాంట్రాక్టర్‌తో పనులు ప్రారంభించారు. బ్రిడ్జి నిర్మా ణం పనులు ఆలస్యం కావడంతో మానేరులో తాత్కాలిక మార్గంలో వేసిన మట్టి రోడ్డుపై ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో బలమైన ఈ దురు గాలులు వీచడంతో వంతెన కూలింది. వంతెన కూలడానికి ఒక నిమిషం ముందు అదే ప్రాంతం నుంచి వెళ్తున్న 60మంది పెళ్లి బృందం బస్సుకు తృటిలో భారీ ప్రమాదం తప్పింది. పగటిపూట ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉన్న సమయంలో వంతెన కూలినట్లయితే భారీ ప్రాణ నష్టం చోటుచేసుకునేదని, అదృష్టవశాత్తూ రాత్రి సమయం కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు అంటున్నారు. మంగళవారం ఉదయం ఆ ప్రాంతం నుంచి వెళ్తున్న పలువురు వ్యక్తులు వంతెన కూలడాన్ని గమనించిన పోలీసులకు సమాచారం ఇచ్చారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో వంతెన నిర్మాణంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్యాలెన్స్ కోసం పెట్టిన చెక్కలు చెదలు మిగతా 7లో..

## నరేంద్ర మోదీ పాలనలో భారతీయుల 500 ఏళ్ల కల నెరవేరింది

రామ రాజ్య స్థాపనే నరేంద్ర మోదీ ధ్యేయం..

హిందూ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ లెక్కచేయడం లేదు..

ఎంపీ ధర్మపురి అరవింద్

3లో..

# డీకే అరుణతో మాకు పోటీ లేదు

## రుణమాఫీ చేస్తా.. మీ పార్టీని రద్దు చేస్తారా? : సీఎం రేవంత్ సవాల్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



'జోగులాంబ సాక్షిగా మాట ఇస్తున్నా.. చెప్పిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం.. రైతులెవరూ అధైర్యపడొద్దు. బ్యాంకులు రైతులను ఇబ్బంది పెట్టొద్దు. రుణమాఫీ చేసే బాధ్యత నాది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గడువులోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా?.. అని కేసీఆర్, హరీశ్‌రావులకు రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. పదేండ్లు అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీలను కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకు తాము ఇప్పటికే రూ.24 వేల కోట్లు వడ్డీ కట్టామన్నారు. కాంగ్రెస్‌పార్టీ పూర్తికాలం అధికారంలో ఉంటుందని, ఐదేండ్లలో పాలమూరు- రంగారెడ్డితో పాటు తుమ్మిళ్ల, కేఎల్ఐ, కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామని తెలిపారు. మంగళవారం నారాయణపేట జిల్లా మద్దూరు, నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిల్లో నిర్వహించిన కాంగ్రెస్ సభల్లో సీఎం రేవంత్ ప్రసంగించా రు.'పాలమూరు బిడ్డకు బూర్గుల రామకృష్ణారావు తర్వాత 70 ఏండ్లకు ముఖ్యమంత్రిగా అవకాశమొచ్చింది. వచ్చిన అవకాశాన్ని ఉపయో గించుకొని రాజకీయాలకు అతీతంగా సలహాలు సూచనలు ఇచ్చి జిల్లాను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సహకరించాలి' అని మద్దూర్‌లో జరిగిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సభలో రేవంత్ కోరారు. బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలోనూ, ఉద్యోగాలను భర్తీ చేయడంలోనూ, నిధులను వెచ్చించడంలోనూ ఈ జిల్లాపై వివక్ష చూపిందని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా ఉ ందన్నారు. కేసీఆర్ ఎంపీగా ఉన్నా మహబూబ్‌నగర్‌ను పట్టించుకోలేదన్నారు. రాజోలి, తుమ్మిళ్ల, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు పూర్తయితే జిల్లా వ్యవసాయంలో అభివృద్ధి చెందుతుందన్నారు. దొంగలకు సద్ది మూటలు మోసే నేతలు మన జిల్లాలో కొందరు ఉన్నారని, అలాంటివారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు డికె.అరుణ, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో తమకు ఎలాంటి వివాదం లేదన్నారు. 'నరేంద్ర మోడీ కత్తి.. పాలమూరు కడుపులో పొడిచేందుకు ప్రయత్నిస్తోంది. దాని గురించే ఆందోళన తప్ప ఆమెతో నాకు పోటీ లేదు. ఆమె సొంత ఊరిలోనే ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయింది.. ఆమెకు నాకు ఏం పోటీ. కొడంగల్‌ను దొంగ దెబ్బ తీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారు' అని డికే అరుణ్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. 'నాకు పాలమూరులో శత్రువులు.. ప్రత్యర్థులు ఎవ్వరూ లేరు" అని రేవంత్ స్పష్టం చేశారు. ఆనాడు మంత్రిగా ఉన్న అరుణ.. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నారని తెలిపారు. ఇంట్లో గెలిచి.. రచ్చ గెలవాలని అంటారని.. మన ఇల్లు కొడంగల్.. ఇక్కడ మనం పెద్ద మెజార్టీతో గెలవాలని కోరారు. బీజేపీ నేతలకు పిచ్చి పట్టిందని ఆరోపించారు. తామంతా హిందువులం.. పూజలు చేసిన వాళ్లమేనని భక్తి మన గుండెల్లో ఉండాలన్నారు. వారు గోడలమీద మిగతా 7లో..

# నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్



రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు బుధవారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు అన్ని రకాల మేనేజ్‌మెంట్ల పరిధిలోని స్కూళ్లకు సెలవులు ఇస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కూళ్లకు మంగళవారమే చివరి పనిదినంగా ఉంది. ఈ సందర్భంగా మంగళవారం ఇటీవల ముగిసిన సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షల ఫలితాలను స్కూళ్లలో ప్రకటించారు.

## కేంద్రంలో మంత్రిని చేసే స్థాయి నీది కాదు

2లో..

నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



# బిఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కవు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలను మాయ చేసేందుకు యత్నిస్తూ మాజీ సిఎం కెసిఆర్ బస్సు యాత్ర చే స్తానంటుండని, బస్సు యాత్ర కాదు కదా.. మోకాళ్ళ యాత్ర చే సినా భువనగిరి, నల్గొండలో ఆ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని రో డ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అ న్నారు. నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లిక్క ర్ కేసులో అరెస్టు అయిన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బెయిల్ దొరకదని, వీళ్లు చేసిన అవినీతి, అక్రమాలకు అతి త్వరలో కెసిఆర్, కెటిఆర్ కూడా జైలుకెళ్లడం ఖాయమన్నారు. నల్గొండ, భువనగిరిలో బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు కనీసం సర్పంచ్‌లుగా కూడా పనికిరారని వ్యాఖ్యానించారు. కెసిఆర్‌కి దమ్ముంటే మెదక్‌లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. తాను పిలిస్తే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి వచ్చేందుకు 25 మంది ఎంఎల్ఏలు సిద్ధంగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 15 స్థానాలలో తమ పార్టీ గెలుపొందుతుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ఒక్క ఎంపి సీటు కూడా రాదన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లకు కాలం చెల్లిందని, పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడేం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు వేయించుకునే కుట్ర చేస్తున్నారని, ఆ రెండు పార్టీల కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

మిగతా 7లో..

# కేజ్రీవాల్, కవితలకు కస్టడీ పొడిగింపు

## 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్




**న్యూఢిల్లీ :** ఢిల్లీ ఎక్సైజ్ స్కాంకు చెందిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని మే 7 వరకూ 14 రోజుల పాటు రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఆయనతో పాటు ఈ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున గోవా ఎన్నికల్లో ఫండ్ మేనేజర్‌గా వ్యవహరించిన చంద్రప్రీత్ సింగ్‌ల జ్యుడీషియల్ కస్టడీని కూడా మే 7 వరకూ పొడిగించింది. మంగళవారంతో వీరి కస్టడీ ముగియడంతో వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ముందు హాజరుపర్చారు. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరడంతో కోర్టు అనుమతించింది.

### కేజ్రీవాల్‌లో స్వల్ప మోతాదులో ఇన్సులిన్

జైలులో కేజ్రీవాల్‌కు షుగర్ లెవెల్స్ పెరగడంతో కోర్టు ఆదేశాల మేరకు ఆయనకు సోమవారం సాయంత్రం స్వల్ప మోతాదులో వైద్యులు ఇన్సులిన్ ఇచ్చారు. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. హనుమాన్ జయంతి సందర్భంగా తమకు మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 24-04-2024


## మంగళవారం రోజు 16 నామినేషన్లు దాఖలు




### 26 మంది అభ్యర్థులు, 44 నామినేషన్లు నమోదు

### వివరాలు వెల్లడించిన రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి మంగళవారం పదహారు 16 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. బహుజన్ లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా అశోక్ గౌడ్ అబ్బగోని, ఆలిండియా బీసీ ఓబీసీ పార్టీ అభ్యర్థిగా పోతు నవీన్, ప్రజా సేన పార్టీ అభ్యర్థిగా పోతు నాగరాజు, ఆలిండియా నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం. డీ. షాహెద్ ఖాన్, దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా గోలి నరేష్ నామినేషన్లు సమర్పించారని వివరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా కొత్తకొండ శక్తి ప్రసాద్, బీ. బీ. నాయక్, మహమ్మద్ జమీల్, జి. సాయికృష్ణ మూర్తి నామినేషన్ లు వేశారన్నారు. అదేవిధంగా ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన రాపెల్లి సత్యనారాయణ రెండవ సెట్ ను, రాపెల్లి శ్రీనివాస్ మూడవ సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారని తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కండెల సుమన్ కూడా మూడవ సెట్ నామినేషన్ దాఖలు చేశారని అన్నారు. వీరితో పాటు అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా యుగంధర్ గట్ల, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా కోటగిరి శ్రీనివాస్, విద్యార్థులు, రాజకీయ పార్టీ అభ్యర్థిగా భూక్య నందు మూడవ సెట్, స్వతంత్ర అభ్యర్థిగా కాట్రాజి ప్రశాంత్ రెండవ సెట్ నామినేషన్లు వేశారని వివరించారు. కాగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 26 మంది అభ్యర్థులు మొత్తం 44 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

## కన్నుల పండువగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నర్సి రోడ్డు లోగల హనుమాన్ మందిరంలో పూర్ణ కుంభ మహాభిషేకం, ధ్వజ ఆవిష్కరణ, సుప్రభాత సేవ, రామనామ హోమము తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చావిడి దగ్గర ఉన్న నడి ఊర్ల హనుమాన్ మందిరంలో, పాండు ఫారంలోని హనుమాన్ మందిరంలో, రాకాసిపేటలోని హనుమాన్ మందిరంలో గంజిలో గల హనుమాన్ మందిరంలో, బ్రాహ్మణ గల్లీలో గల దక్షిణముఖి హనుమాన్ మందిరంలో ఇలా పట్టణంలోని అనేక హనుమాన్ మందిరాలలో ఆకు పూజ, వడ పూజలు చేపట్టి ఆంజనేయ స్వామి జన్మ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రిని పరామర్శించిన ఎమ్మెల్యేలు



టైన్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ఉమ్మడి మండలాల ఎంపీపీ బుద్దే సావిత్రిని బోధన్ ఎమ్మెల్యేసుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి లు పరామర్శించారు. మంగళవారం ఉదయం ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త సీనియర్ నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు బుద్దె రాజేశ్వర్ గుండెపోటుతో హఠాత్మరణం చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదాన్న విట్ఠల్ రావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, బీఆర్ఎస్ పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి ఆయేషా ఫాతిమాలు భౌతిక కాయాన్ని సందర్శించి ఎంపీపీ బుద్దె సావిత్రిని పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. బుద్దె రాజేశ్వర్ అకాల మరణం పట్ల సాలూర మండలంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## ఆంజనేయ ఆలయాలవద్ద అన్నదానాలు.

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ కేంద్రముతోపాటు మండల అన్నిగ్రామాలలో హనుమాన్ ఆలయాల వద్ద విడిసిలు,యువజన సంఘాలవారు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యాక్రమాలు నిర్వహించారు.గ్రామాలలో ఆంజనేయ మందిరముంటేచాలు.అందంగ పూలతో, విద్యుత్ దీపాలతోఅందంగా అలంకరించారు.యువజన సంఘాలు,అలాగే గ్రామాల వీడీసీలు,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శామియానాలు,మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు ఉదయము నుండి ఆంజనేయ ఆలయాలలో ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.కొన్ని చోట్ల యువకులు చందాలరూపంలో డబ్బులు పోగు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.మాక్లూర్ కేంద్రములో వీడీసీ, ఉట్టి కారక్రమంలో యువతకు 5111 రూపాయల ఉట్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో యువత పోటీపడి ఉత్సాహంగా పాల్గొన్నారు. చికిలి , వివిధ గ్రామాల హనుమాన్ మాలదారులు, మాల విరామణ కోసం, కొండ గట్టుకు బయలు దేరారు.



# కేంద్రంలో మంత్రిని చేసే స్థాయి నీది కాదు

### దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 కంటే ఎక్కువ సీట్లు రావు

### ఇచ్చిన హామీలలో ఫ్రీ బస్సు మినహా ఇంకేది అమలు చేయడం సాధ్యం కాదు

### ప్రజలను తప్పుదోవ పట్టించి మోసం చేస్తున్న కాంగ్రెస్ రేవంత్

### ఒకరు దేవుని సాక్షిగా ఇంకొకరు దేవుని పేరు చెప్పుకోవడం ఎన్నికల కోడ్ కు వర్తిస్తుంది

### ఇతరుల కుటుంబం గురించి మాట్లాడే ముందు మీ కుటుంబంలో నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలి

### మా కుటుంబం, మా పిల్లల గురించి జిల్లా ప్రజలకు బాగా తెలుసు

### ఓట్ల కోసం రాముని రూపంలో రావణుడు, ఆంజనేయ రూపంలో వాలి వస్తున్నాడు.. ప్రజలు జాగ్రత్త

### కెసిఆర్ చేసిన అభివృద్ధి, ప్రస్తుత వైఫల్యాలు గుర్తించి నాకు ఓటు వేయాలి

### విలేకరుల సమావేశంలో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి గెలిస్తే కేంద్ర వ్యవసాయ మంత్రిని చేస్తానని ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డికి ఆ స్థాయి లేదని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన్ రెడ్డిని గెలిపించుకుంటానని బడాయి మాటలు మాట్లాడుతున్న



రేవంత్ రెడ్డి మాటల్లో ఏమాత్రం అర్థం లేదన్నారు. వాస్తవంగా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం అనేది ఒక భ్రమ మాత్రమే అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్ల కంటే ఎక్కువ రావని ఆయన సవాలు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇకపోతే బాసర సరస్వతి సాక్షిగా ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అని ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని దీనిపై చర్యలు తప్పవన్నారు. ఇలాంటి ఎన్నో మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. భగవంతుని పేరు చెప్పుకొని ఓట్లు అడగడం ఎన్నికల కోడ్ వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. అయితే లంచం తీసుకొని పట్టుబడ్డ ఓటుకు నోటు విషయం ప్రజలందరికీ తెలుసునని, ఇప్పుడు నీ మాటలు ప్రజలు వినే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. ఆ... ఇదిలా ఉండగా ఇతరుల కుటుంబం గురించి మాట్లాడే ముందు నీ కుటుంబంలో నీ విలువ నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సొంత సోదరులే తన ఫోటోను లేకుండా సోనియా గాంధీ ఫోటో ఫ్లెక్సీలలో పెట్టుకుంటున్న సందర్భాన్ని గుర్తు చేస్తూ సొంత తోబుట్టువులే విలువను ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నావని అన్నారు. అలాంటి నీ కుటుంబ పరిస్థితిని పక్కన పెట్టి మచ్చలేని మా కుటుంబం పై ఆ బాండాలు వేయటం సరికాదన్నారు. నా కుటుంబం గానీ నా కుమారులు గాని వారి విషయం జిల్లా ప్రజలకు బాగా తెలుసని చెప్పారు. ఇంతటి నీచమైన దిగజారుడు స్థాయిలో మాట్లాడడం మానుకోవాలన్నారు. ఈ విధంగా అవమానించి బురద పూసి పతివ్రతలా మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎవరో చెప్పిన మాటలను విని సభలో ప్రసంగించే దిగజారుడు స్థాయి నీది అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ పుష్కలంగా నీరు, విద్యుత్తు, వ్యవసాయ రంగానికి, రైతులకు, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేస్తూ మీ మోసపూరిత మాటలుతో కేసీఆర్ ను వదులుకోవాల్సిన దుస్థితి వచ్చిందని గ్రామ ప్రజలు తెలుపుతున్న సందర్భాన్ని ప్రస్తావించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న హామీలు నూటికి నూరు శాతం అమలు కాలేదు అన్నారు. కేవలం మహిళలకు ఫ్రీ బస్సు మినహా మిగతా వాటిలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ కు, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుచేసుకొని ఓటర్లు బ్యాలెట్ తో సమాధానం చెప్పాలన్నారు. అంతేకాకుండా ఓట్ల కోసం వచ్చిన సందర్భాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం పట్ల నిలదీయాలని సూచించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను నిరాధారమైన ఆరోపణలతో కేసులు బనాయించి జైలులో పెట్టడం అధికార దుర్వినియోగం అన్నారు. తాజాగా జరిగిన జిల్లా సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ కవితను దొరసానిగా సంబోధించడం, అదేవిధంగా శత్రువు లాంటి బిజెపి అభ్యర్థి అరవిందును సోదరా అని సంబోధించడంలో అంతర్యం ఏంటని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఇకపోతే బిజెపిలో రాముని రూపంలో రావణాసురుడు, ఆంజనేయ రూపంలో వాలి వస్తున్నారని అలాంటివారిని ప్రజలు గుర్తించి జాగ్రత్త పడాలన్నారు. గతంలో ప్రధాని మోడీ నల్లధనాన్ని తెచ్చి ఇంటింటికి 15 లక్షలు ఇస్తానని, నిరుద్యోగ యువత కోసం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఇచ్చిన అబద్ధపు హామీలు పూర్తిగా మోసపూరిత హామీలేనని ఆయన ఆరోపించారు. అయితే అక్కడ మోడీ, ఇక్కడ అరవిందు ఇద్దరూ అబద్దాలకోరు అని అసహనం వ్యక్తం చేశారు. అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని గుర్తు చేస్తూ కేసీఆర్ కృషితో సాధించుకున్న తెలంగాణలో జరిగిన అభివృద్ధిని గుర్తించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మేయర్ నీతు కిరణ్, బాజిరెడ్డి జగన్మోహన్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, శిర్ప రాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, బేల్దారి గోపి, ఎనుగందుల మురళి పాల్గొన్నారు.

## డైట్ కాలేజ్ ముందు విద్యార్థుల ధర్నా

### సమస్య పరిష్కరించాలని కలెక్టర్కు విన్నపం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని డైట్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని కాలేజీ ముందు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉర్దూ మీడియంకు సంబంధించిన డిప్యూటేషన్ లో ఉన్న ఉపాధ్యాయులను యధావిధిగా విధులను కొనసాగించాలని, రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలని, చాత్రోపాధ్యాయ విద్యార్థులు డైట్ కళాశాలలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయ విద్యార్థులు మాట్లాడుతూ డిప్యూటేషన్ లో ఉన్న ఉపాధ్యాయులను కొనసాగిస్తూ, రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని, గతంలో జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. కానీ డిప్యూటేషన్ లో ఉన్న ఇద్దరు ఫ్యాకల్టిని కూడా ఇప్పుడు తీసివేయడం చాలా బాధాకరమన్నారు. ఉన్న ఫ్యాకల్టీని తీసివేస్తే ఉర్దూ మీడియం సంబంధించిన చాత్రోపాధ్యాయ విద్యార్థులకు ఎవరు బోధిస్తారని విద్యార్థులు అధికారులను, ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. మేము విద్యార్థులుగా ఏ విధంగా చదువుకోవాలి, విద్యకు సంబంధించిన సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలనీ బాధపడుతున్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం కల్పించుకొని మాకు కావలసిన ఫ్యాకల్టీని, అదేవిధంగా ఇప్పటివరకు డిప్యూటేషన్లు చేసిన ఫ్యాకల్టీని కూడా కంటిన్యూగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. నేను పక్షంలో చాత్రోపాధ్యాయులకు అకాడమిక్ పరంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అకాడమీక్ సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా తక్కువ సమయంలో ఎక్కువ సిలబస్ పూర్తి చేయడానికి ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయులు, ఇబ్బంది ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఫైనల్ ఇయర్ లో ఉన్న విద్యార్థులకు సిలబస్ పూర్తికాకపోవడంతో టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిన తరుణంలో విద్యార్థులు అయోమయంగా ఉన్నారన్నారు. డైట్ కళాశాలలో మే నెలలో కూడా తరగతులు జరిగే అవకాశం ఉందని, అదేవిధంగా జూన్ మొదటి వారంలో పాఠశాలలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. దానితో చాత్రోపధ్యాయులకు సిలబస్ పూర్తి కావడం కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ స్పందించి డిపుటేషన్ లో ఉన్న ఉపాధ్యాయులను కొనసాగిస్తూ, అదే తరుణంలో రెగ్యులర్ ఫ్యాకల్టీని వెంటనే నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి కండెల సుమన్ నామినేషన్ ర్యాలీ

### అగ్రకుల పార్టీలకి అభిముఖంగా డీఎస్పీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మ సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంలో భాగంగా ఆ పార్టీ అభ్యర్థి కండెల సుమన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పార్లమెంటు లోక్ సభ స్థానాలకి తెలంగాణ కేంద్రంగా అన్ని స్థానాల్లో ధర్మ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. మూడవ సెట్ నామినేషన్ వేసిన అనంతరం డిఎస్పి అభ్యర్థి కండెల సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎంత దోపిడీ చేసిందో పది ఏళ్ళు పాలించింది మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కూడా అంతకుమించి దోపిడీ చేసి బడా వ్యాపారస్తుల్ని బలవంతులని చేసింది తప్ప సామాన్యులకు ఎలాంటి న్యాయం చేయలేదని తెలిపారు. అందుకని 75 ఏళ్లుగా 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలను సామాజికంగా, రాజకీయంగా, సాంస్కృతింగా దోపిడీ చేసి వెనుకబాటుకి గురి చేస్తున్న అగ్రవర్ణ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లను బొంద పెట్టి, ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో సామాజిక రాజకీయ విప్లవం సృష్టించబోతున్నామని తెలిపారు. నిజామాబాద్ నుంచి అనేకమంది బడుగు బలహీన వర్గాలు గల్ఫ్ దేశాలకు వలస పోవడానికి కారణం స్వాతంత్ర్యనంతరం నుంచి దేశాన్ని పరిపాలిస్తున్న ఈ అగ్రకుల పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే కారణమని విమర్శించారు. అందుకే ఏడు శాతం లేని అగ్రకుల నాయకులకి అభిముఖంగా 93 శాతం అణగారిన వర్గాల తరఫున పోటీ చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిని చెప్పుల గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు ప్రేమ్, మహిపాల్, జిల్లా బిసి నాయకులు స్వామి, సాగర్, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నిజామాబాద్ జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, వంటశాలను, పాఠశాల రికార్డులను, విద్యార్థుల ఆన్ లైన్ రిపోర్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ఎండలో తిరగకూడదని, సాయంత్రం పూట మాత్రమే ఆటలు ఆడుకోవాలని, చెరువులు, కుంటలు, కాల్వల దగ్గరకు వెళ్లరాదని విద్యార్థులకు ఆయన సూచించారు. సెలవులలో ఇంటి దగ్గర కఠినంగా ఉన్న సబ్జెక్టులను చదువుకోవాలని తెలిపారు. అనంతరం కేజీబీవీని సందర్శించి చేపడుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. అమ్మా ఆదర్శ పాఠశాల పనులకు ఎన్నికైన ఉపాధ్యాయులు వేసవులలో అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. జి.సి.డి.ఓ అనిత, ప్రధానోపాధ్యాయులు సూర్యకుమార్, ఖలీల్ అహ్మద్, కె.జి.బి.వి. ఎస్.ఓ హిమబిందు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-04-2024


# నరేంద్ర మోదీ పాలనలో భారతీయుల 500 ఏళ్ల కల నెరవేరింది

**రామ రాజ్య స్థాపనే నరేంద్ర మోదీ ధ్యేయం..**

**హిందూ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ లెక్కచేయడం లేదు.. : ఎంపీ ధర్మపురి అరవింద్**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




రామ రాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. హిందువులను అనుగదొక్కే విధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తయారు చేసిందని మండిపడ్డారు. దేశ సంపదను దోచి మైనార్టీలకు పంచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. మంగళవారం బోధన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లతో కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు.అనంతరం పట్టణంలో నిర్వహిస్తున్న వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నరేంద్ర మోడీ హయాంలో భారతీయుల 500 ఏళ్ల కల నెరవేరి ఇవాళ హనుమాన్ జయంతోత్సవాలు సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంలో చాలా మంది పాత్ర ఉందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో రామరాజ్యం నిర్మాణం కొరకు మరింత కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చూస్తుంటే హిందూ సమాజం భయపడే విదంగా ఉందని అన్నారు. హిందూ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ లెక్కచేయడం లేదని ఆరోపించారు. 60ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీ పసుపు బోర్డు తీసుకురాలేదుగానీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించి వ్యవసాయ మంత్రిని చేసి బోర్డును తీసుకొస్తాననడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వం పాలించిన పది ఏళ్లలో హైవే రోడ్లు, రైల్వేలు, కాలేజీలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బీజేపీ మ్యానిఫెస్టో అన్ని వర్గాల వారికి ఉపయోగ పడేలా తయారు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చదివి ప్రధాన మంత్రే ఉలిక్కి పడ్డారని అన్నారు. దేశాన్ని మూడు ముక్కలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. పాకిస్తాన్ నుండి ఎంతో మంది తీవ్రవాదులు భారత దేశానికి వచ్చి బాంబు బ్లాస్టులు చేసింది కాంగ్రెస్ పాలనలో కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు హిందువులు అంటే ఎందుకు ఇంత కక్ష అని అడిగారు. ముస్లింల ఆర్థిక పరిస్థితుల బాగుకోసమే మ్యానిఫెస్టో తయారు చేయడంపై ఆయన విమర్శించారు. రైతులకు, మహిళలకు, యువతకు ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను అటకెక్కించారని మండిపడ్డారు. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ చేసిన అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి గానీ, కుటుంబంపై రాజకీయాలు చేయడం తగదని తన వ్యక్తిగత అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. కాళేశ్వరం, మిషన్ భగీరథలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి పై చర్యలేవని ప్రశ్నించారు. సిబిఐ చే ఎంక్వయిరీ ఎందుకు చేయించలేట్లదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జిల్లా ప్రభారీ వెంకట రమణి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, బోధన్ ప్రభారీ నీలం రాజు, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ మండల అధ్యక్షులు బాలరాజు, మనోహర్, ప్రవీణ్ ,ఇంద్రకరణ్,బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్, వైస్ ఎంపీపీ యోగేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉరుములు మెరుపులతో కూడిన ఒక మోస్తారుగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ అధికారులకు సూచించారు. వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పౌర సరఫరాల, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో కలిసి వీ.సీ లో పాల్గొన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కాగా, అనివార్య కారణాల వల్ల వర్షాలకు ధాన్యం తడిచినా కూడా రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కమిషనర్ చౌహాన్ భరోసా కల్పించారు. తడిచిన ధాన్యాన్ని ఎండబెట్టిన మీదట కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు కూడా ధాన్యాన్ని పూర్తి స్థాయి మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల శాఖ సంసిద్ధమై ఉందన్నారు. అయితే రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టి ధాన్యం నిల్వలు తడిసిపోకుండా చూసుకోవాలని హితవు పలికారు కాగా రైతుల నుండి సేకరించే తడిచిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని తదనగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, డీఎస్ఓ చంద్రప్రకాశ్, మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగవ్వ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ వద్ద ఉన్న హనుమాన్ జంక్షన్ లోని 54 అడుగుల అభయాంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయన గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆంజనేయ స్వామి ఆశీస్సులను అందజేస్తూ కృపకు పాత్రులు కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర



అధ్యక్షుడు కేశ వేణు, నరాల రత్నాకర్, చంద్రశేఖర్, మాజీ మేయర్ ఆకుల సుజాత, ఆకుల శ్రీశైలం, నరాల సుధాకర్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరాల్లో పూజలు నిర్వహించడం మాజీ ఎమ్మెల్యే బిగాల, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

**హనుమాన్ జయంతి శోభయాత్రలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి తో కలిసి సేవా కార్యక్రమాలు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గోల్ హనుమాన్, రొకడి హనుమాన్ ఆలయాల్లో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభయాత్రలో ఆయన ఆధ్వర్యంలో జెడ్పి కార్యాలయం వద్ద మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హనుమాన్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జిల్లా ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన నేను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీతూ కిరణ్, సిర్ప రాజు, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్, దండు శేఖర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి మందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని 5వ డివిజన్ పరిధిలోని ఆర్యనగర్ లోని అభయ ఆంజనేయ స్వామి మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా భారతీయ జనతాపార్టీ యువ నాయకుడు యాదల నరేశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండి బుద్ధి బలం, దైర్యం, శక్తి ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించిన ఆలయ కమిటి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్గాం పి, ఆర్యనగర్ యువత అత్యధిక సంఖ్యలో హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు రాజమౌళి, తిరుపతి, వెంకటేశం, హన్మాండ్లు, విఠల్, భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రమణ, జగన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయండి

**ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ




ఈనెల 27న హైదరాబాదులోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగే తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిచ్పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు దినేష్ మాదిగ, అధికార ప్రతినిధి వెంకటరమణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అందుకు సహకరిస్తున్న భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా మాదిగ విద్యార్థులు బీసీ విద్యార్థులు ఉపకుల విద్యార్థులు అందరూ కూడా భారతీయ జనతా పార్టీని గెలిపించాలని, మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం నరేంద్ర మోడీ హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు హాజరై మీకు తోడుగా ఉంటాడని, అంతే కాకుండా కేంద్రంలో క్యాబినెట్ శాఖ అధిపతులతో కమిటీ వేశారన్నారు. సుప్రీంకోర్టులో కూడా తీర్పును రిజర్వ్ చేసి ఉంచడం జరిగిందని, త్వరలో ఈ తీర్పు సానుకూలంగా రావాలని, వచ్చే విధంగా కృషి చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని మరోసారి కేంద్రంలో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభయాత్రలో బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన హనుమాన్ జయంతి హనుమాన్ శోభాయాత్రలో నిజామాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గోల్ హనుమాన్, రొకడి హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభయాత్రలో ఆయన ఆధ్వర్యంలో జెడ్పి కార్యాలయం వద్ద మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హనుమాన్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జిల్లా ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన నేను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీతూ కిరణ్, సిర్ప రాజు, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, సత్యప్రకాశ్, దండు శేఖర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి అరవింద్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రను నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో గల కంఠేశ్వర్ ఆలయం వద్ద ఈ శోభాయాత్ర ప్రారంభమైంది. నగరంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన ఈ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామ నామాన్ని జపించారు. అదేవిధంగా జై బోలో హనుమాన్ కి అంటూ భక్తి శ్రద్ధాలతో నినాదాలు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే జరిగే ఈ శోభాయాత్ర శివాజీ నగర్ లోని ఆర్ఆర్ చౌరస్తా వద్ద భారీ సభను ఏర్పాటు చేశారు. మార్గ మధ్యలో వివిధ స్వచ్ఛంద సంస్థలు పార్టీలకు అతీతంగా భక్తుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, పార్టీ జిల్లా కార్యదర్శి న్యాలం రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి నామినేషన్ లో పాల్గొన్న మాక్లూర్ డిఎస్పి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల ధర్మసామాజ్ పార్టీ కార్యకర్తలు,నిజామాబాద్ పార్లమెంట్ ధర్మ సమాజ పార్టీ అభ్యర్థి,కండెల సుమన్ నామినేషన్ కార్యక్రమములో ఆయనతో కలిసి పాల్గొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు , ముఖ్యనాయకులతో, కలిసి కంటేశ్వర్ నుండి కలెక్టరెట్ కార్యాలయంవరకు భారీర్యాలి హించారు.ఈ ర్యాలీలో జిల్లా నాయకులతోపాటు, ఆర్మూర్ నియోజకవర్గం డి ఎస్ పి ఇంచార్జ్ ప్రేమ్ మహారాజ్, మాక్లూర్ మండల అధ్యక్షులు రమేష్ మహారాజ్,మాక్లూర్ కేంద్ర డి



యస్ పి కార్య కర్తలు,మండల ప్రధాన కార్య దర్శి బాద్గుణ సాయిలు, భూమేష్, చిక్కిల పోశెట్టి (రెడ్డి),రాజేశ్వర్, నవీన్, మహేష్, బి లక్షన్, బి నడిపి సాయిలు,సుమ, అరుణ్, శివప్రసాద్ (బన్ని) తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (24-04-24)f_times of varha main (13-2).qxd 4/24/2024 6:05 AM Page 4



# పేదల పెన్నిధి పోరాటాల వారధి



## సిపిఎం బలపరిచిన పార్లమెంటు అభ్యర్థి ఎండి జాంగిర్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఓటర్ మహాశయులను పరిచయం చేసుకున్న సిపిఎం బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి ఎండి జాంగిర్. పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే ఎండి జాంగిర్ సిపిఎం అభ్యర్థి ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల్లో పార్లమెంటు అభ్యర్థిగా నాకు సిపిఐ ఎం బల పరిచి నాకు అభ్యర్థి గా నిలబెట్టిన శుభ సందర్భంగా మీ అందరికీ విప్లవ అభివందనాలు మే 13న జరిగే ఎన్నిక ల్లో ప్రజలు పార్టీ సిపిఐ ఎం అభ్యర్థి భువనగిరి ఎంపీగా ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు,గత పాలకు లు కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో బిజెపిని నెత్తినెక్కిం చుకుంటే తీసి మొద్దు ఎత్తుకున్నట్లు ఉన్నదిగా ప్రజలు గత 10 సంవత్సరాలుగా బిజెపి ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైందని కాంగ్రెస్ చేయబడిన ప్రైవేటీకరణ దుందుడుగుగా అమలు చేస్తూ అంబానీ ఆధాని వంటి కుబేరులను పెంచి పోషిస్తుంది పేదలను మరింత పేదలుగా మార్చివేసింది, నిత్యవసర వస్తువులు పైపైకి పెరగడంతో పేద ప్రజలు కొనే పరిస్థితిలో లేరు అధిక భారంతో అప్పుల పాలు అవుతున్నామని గగ్గోలు పెడుతున్న ప్రజలు పెట్రోల్ గ్యాస్ డీజిల్ ఇలాంటి వాటి కూడా ధరలు విపరీతంగా పెంచడంతో తక్షణమే కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి గద్దతించాలని పిలుపునిచ్చారు.

ప్రజా వ్యతిరేక చర్యలు రైతు నల్ల చట్టాలు ప్రజలపై జీఎస్టి మూవీ కేంద్ర ప్రభుత్వం డబ్బును దోచుకుని మరల వాటినే ప్రజలకు కొన్ని ఉచితాలుగా ఎరచూపి ఓట్లు దండుకోవడం తప్ప ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేద ప్రజ లకు చేసింది ఏం లేదన్నారు, గ్రామాలలో కొద్ది గొప్ప నిధులను ఇస్తున్నాము చెప్పి మాయ మాటలతో మోసం తో గారడి చేస్తూ మోడీ ప్రభుత్వం మరలా మూడోసారి కూడా మేమే వస్తున్నామని అబద్ధాలు చెప్పడం పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తల నుండి చందాల రూపంలో బాండ్ల రూపంలో డబ్బులు దొబ్బి ఓట్లకు డబ్బులు పంచ స్థితిలో తయారయిందని ఇలాంటి డబ్బు రాజకీయాలను తక్షణ మే గద్దదించాలని పిలుపునిచ్చారు,బిజెపి ప్రభుత్వం చేస్తుంది దేశానికి తిండి పెట్టే రైతులను కాపాడుకోవ డానికి పంటలకు మద్దతు ధర ఇవ్వాలని స్వామినాథన్ కమిటీ సిఫారసులను చట్టబద్ధం చేయడం లేదు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులను పట్టించుకోక పోవడం లేదు ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసి కూలీలను ఇక్కట్లు పాలు చేస్తుంది కనీస వేతనం రోజుకు 600 ఉండాలని డిమాండ్ చేశారు, ఇకపోతే టిఆర్ఎస్ పార్టీ బిజెపితో లాలూజీతో కుమ్మక్కయింది బిజెపి ప్రజా వ్యతిరేక చట్టాలను చాలా వాటిని సమర్పించింది రాష్ట్ర ప్రజలపై అహంకారపూరితమైన పాలన సాగించింది అందుకే ప్రజల నుండి వ్యతిరేకతను ఎదుర్కొని అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇంకా తడబడుతూనే ఉంది కరువు సమస్యను నిర్లక్ష్యం చేసింది మేడిగడ్డ కుంగింది తక్షణమే రైతులకు ప్రత్యామ్నాయమై ఏర్పాట్లు చేయలేకపోయింది విద్యార్థుల స్కాలర్షిప్లను మేసు బిల్లు ప్రవేటీకరణ నియంతృత్వం మతోన్మాదం వంటి విషయాల్లో కాంగ్రెస్ టీఆర్ఎస్ లు వికరంగా నిలబడకుండా అవకాశవాదంతో వ్యవహరిస్తు న్నాయి. బిజెపిని వ్యతిరేకించే శక్తులను కలిపి కదిలేలా కాంగ్రెస్ సర్వ చేయడం లేదు మతోన్మాద కేంద్రత్వ ప్రజా వ్యతిరేక బిజెపిని ఓడించాల్సిన పరిస్థితిలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ప్రజా నాయకుడు ఎండి జాంగిర్ కు అత్యధిక ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా రామర్తి గోపి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రామర్తి గోపి నియమితులయ్యారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి, రాష్ట్ర బాధ్యుడు సురభి ద్వివేది ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వు జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షునిగా గోపిని నియమించడం పట్ల ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని, దానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి విజయంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అందరి సమష్టి కృషితో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బడులను బలోపేతం చేయాలి

### జెడ్పిహెచ్.ఎస్.హెచ్.ఎం వేణు సిసి గోలి కొమురయ్య



టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్ జిల్లా:

మహిళల భాగస్వామ్యంతోనే సర్కారు బడులు బలోపేతం అవుతాయని అందుకు మహిళలందరూ సహకరించాలని జెడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి ప్రధానోపాధ్యాయుడు వేణు, డిఆర్డిఎ సెర్ప్ సిసి గోలి కొమురయ్యలు అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కాకతీయ, శ్రీ మణికంఠ గ్రామైక్య సంఘాల నెలసరి సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సర్కార్ బడులను బలోపేతం చెయ్యాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులనే చైర్పర్సన్లుగా బాధ్యతలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు శిక్షణ నైపుణ్యత గల ఉ పాధ్యాయుల చేత నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్య బోధనతోపాటు సాంకేతిక పరిజ్ఞానం అందించుటకు సుమారు 20 లక్షల ఇంట్రాక్టివ్ ప్యానెల్ టీవీలు 03 కంప్యూటర్ యంత్రాలు పాఠశాలలో అందుబాటులో ఉ న్నాయన్నారు. మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వివో ప్రతినిధులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్లు కట్ట రజిత, దాడి భవాని, హై స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఈసీ సభ్యులు, వివోఏ మమత తదితరులు పాల్గొన్నారు.

## బారాస నుండి భాజపా లోకిచేరిక.



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

కల్లడి గ్రామ బి ఆర్ ఎస్ మాజీ ఎంపీటీసీ, మాక్లూర్ సొసైటీ డైరెక్టర్,పులమంతి గంగారాం, మంగళవారం బారాసాను వీడి, భారతీయ జనతా పార్టీ లో చేరారు. అంకాపూర్ లో గల ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి నివాసంలో, ఆయన ఆధ్వర్యములో చేరారు.గంగారాం తోపాటు కల్లడి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ మోహన్, ప్రైమరి పాఠాశాల ఛైర్మెన్ వన్నెల సాయన్న, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుల సతీష్ రెడ్డి,నవాతే సాయన్న, నూకల శ్రీనివాస్(సచిన్),తదితరులు చేరారు. వీరికి ఎమ్మెల్లె భాజపా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కార్యక్రమములో ప్రళయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 100 కేజీల బియ్యం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త– సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైనా నాంపల్లి గోపమ్మ వయసు 65 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం రోజు మరణించడం జరిగింది. వారి కుటుంబానికి దశదిన కర్మ కార్యక్రమానికి సర్వేల్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 100 కేజీ బియ్యం సహాయం చేయడం జరిగింది ఒక వ్యక్తి గాని ఒక కుటుంబాన్ని గాని ఎంత కష్టం వచ్చిందంటే ఎంతో అవసరం వచ్చిందంటే వారికి ఈ రోజుల్లో ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ఓదార్పు నివ్వడమే కాకుండా అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ భరోసాని ఇవ్వడం వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టేల బిక్షపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల జంగయ్య, నలపరాజు రమేష్, మాజీ ఆలయ చైర్మన్లు వెనుముల జగన్ రెడ్డి, వర్ధన్ నాగార్జున, అదేవిధంగా వరికుప్పల శ్రీను, కట్టేల మల్లేష్, కట్టేల సత్తయ్య, ఈసం రామకృష్ణ, నలపరాజు వినయ్ చిలువేరు గాలయ్య, చిలువేరు నరేందర్, జాజుల ముఖేష్ గౌడ్, బాలగోని క్రాంతి గౌడ్, బోయ చందు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త – మెండోరా



దూదిగా గ్రామంలోని కోతి దేవాలయం వద్ద హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించినారు ఈ సందర్భంగా భక్తులు శ్రీరామ శ్రీరామ జయ జయ రామ అంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనం తరం గ్రామ ప్రజలు హనుమాన్ భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వ హించినారు నేటి పర్వదిన సందర్భంగా భక్తులు వారి మొక్కుబడులను చెల్లించడం జరిగింది..

# మోడీ భాస్మాసుర పాలనలో భారత విద్యారంగం భస్మం

### పేదలను విద్యకు దూరం చేసే మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

### విద్యార్థి సంఘాల సదస్సులో మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి

టైమ్స్ఆఫ్ వార్త–ఉమ్మడి వరంగల్ జిల్లా:




దేశంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, అట్టడుగు పేదలు చదువుతున్న విద్యాసంస్థల పట్ల మోడీ ప్రభుత్వం భస్మసుర హస్తాన్ని ప్రయోగించడంతో భారతీయ విద్యా రంగం పూర్తిగా భస్మం అవుతున్నదని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తెలిపారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో కామర్ సెమినార్ హాల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం2020 విద్యార్థులపై దాని ప్రభావం– పర్యవసనాలు అనే అంశంపై సదస్సు కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వ్యక్తులుగా మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ.. దేశంలో 10 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలన ఆదాని, అంబానీ, నీరవ్ మోడి, విజయ్ మాల్యా లాంటి పెట్టుబడిదారులకు సేవ చేస్తూ తరించడమే సరిపోయిందని, దేశ ప్రజలకు, విద్యార్థి, యువత కు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయాన్ని గాలికి వదిలేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతి సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కారు చౌకగా అమ్మడం, ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో పెట్టుబడిదారి వర్గాలు ఇచ్చే డబ్బుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను కొనడం, అప్రజాస్వామికంగా స్థానిక ప్రభుత్వాలను కూల్చడం మాత్రమే చేశారని తీవ్రంగా దుయ్యబట్టారు.మోదీ అచ్చేదిన్, భారత్ వికాస్, సబ్ కా సాత్ కేవలం మాటల గారడీలకే పరిమితం అయ్యిందన్నారు. దేశంలో 11లక్షల బడులు ఉంటే పి.ఎం.సి. పథకం ద్వారా సంవత్సరానికి 14వేల బడులను మాత్రమే అభివృద్ధి చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశంలోని విద్యావేత్తలు, మేధావుల అభిప్రాయాలు తీసుకోకుండా, కనీసం వారితో పూర్తిస్థాయిలో చర్చించకుండానే నూతన జాతీయ విద్యా విధానం2020ని తీసుకురావడంలో దాగి ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పాఠ్యపుస్తకాల్లో లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్ట్ భావాలను తీసివేసి, అశాస్త్రీయ, మూఢత్వ భావాలను ప్రవేశపెట్టి విద్యార్థుల మెదళ్లను విషతుల్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం లేని భారతదేశ నిర్మాణానికి పౌరులంతా ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజాషా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి విద్య రంగ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించేదని, కానీ గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి కేవలం 2.5% నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నదని, దీనిని బట్టే ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నదని అన్నారు. దేశంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, విశ్వవిద్యా లయాలు నిధులు లేక టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోచుకోక, నాణ్యమైన పరిశోధనలు, ప్రమాణాలు లేక కూనరిల్లుతున్నాయని అన్నారు. భారతదేశాన్ని తిరోగమనంలోకి తీసుకువెళ్లే నూతన జాతీయ విద్యా విధానం–2020ని తక్షణమే రద్దు చేయాలని, విద్యార్థుల్లో సామాజిక స్పృహ, బాధ్యతను పెంపొందించే పాఠ్యాంశాలు రూపొందిం చాలని, విద్యా ర్థులందరికీ ఉచిత నాణ్యమైన సమానమైన విద్యా విధానాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, డాక్టర్ పి.జగదీశ్వర్, తెలంగాణ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర నాయకులు డాక్టర్ పృథ్వి, పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, సోషల్ ఆక్టివిస్ట్ ఖలేదా ఫర్వీన్, ప్రముఖ రచయిత సైబాబా, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, యు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రాజేష్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహరావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ కేయూ అధ్యక్షులు శివ, విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, మహేష్, పృథ్వి, గణేష్, అశోక్, అనూష, సంస్కృతి, లక్ష్మి, శ్వేత, కావేరి తదితరులు పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : బండి రమేష్

### పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు.. శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కె.పి.హెచ్.బి. కాలనీలో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలోని అతిపెద్ద కాలనీగా పేరుంది నాకు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రోడ్ నెంబర్ 1,2,3,4,5 తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూష స్పందన లభించింది. ఒకవైపు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మరోవైపు దివంగత నేత పిజేఆర్ కుమార్తె విజయ రెడ్డిలు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళా సమస్యలను పరిష్కరించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి కోరారు. పిజెఆర్ కుమార్తె సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు విజయ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న కూకట్ పల్లి నియోజకవర్గంగా అవతరించిందన్నారు. పీజేఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డిని భారీ ఆదికెంతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో. పాల్గొన్న వారు పిసిసి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాపరెడ్డి, బషీర్ ,మోయిస్ , సంజీవరావు, మేకల మైకల, సునీల్ యాదవ్, గొట్టిముక్కల దేశాలు , మొక్కల వెంకట్, భీమ్రావు, ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, మారుతి, అప్పారావు, రేష్మ, సంధ్యారాణి, మనీ, వాణి తదితరులు పాల్గొన్నారు...

# కెసిఆర్ పాలనలోనే సుభిక్షంగా రైతులు ...!

- అశేష అభిమాన గులాబి జన ప్రభంజనం
- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాలోత్ కవిత నామినేషన్





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పాలనలో మోసపోతున్న రైతన్నలు మేలుకోవాలని రేవంత్ రెడ్డి రైతులను మోసం చేసిండని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ దాఖలు చేశారు. వారి వెంట డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, రాజ్యసభ సభ్యులు వృద్ధురాజు రవిచంద్ర, పాల్గొనగా అనంతరం ఎంపీ క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడారు. నమ్మిన ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. రైతుబంధు గోవిందా.. రుణమాఫీ గోవిందా కాంగ్రెస్ అంటేనే గోవిందా అని ఎద్దేవా చేశారు. గత పదివేల బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో రైతులు ప్రజలు సుభిక్షంగా ఉన్నారని కరువు కాటకాలు లేకుండా సంతోషంగా ఉన్నారని అన్నారు. గత 30 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం లో కరువు అంటే ఏందో రుచి చూసామని మళ్లీ ఇప్పుడు అనుభవిస్తున్నామని కాంగ్రెస్ అంటేనే కేరాఫ్ కరువు అని అన్నారు. బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండోసారి ఎంపీ అభ్యర్థిగా నాకు అవకాశం ఇచ్చారని మీ ఆశీస్సులతో మీ అభిమానాలతో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేసి అత్యంత మెజార్టీతో నన్ను గెలిపిస్తే మానుకోట పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ అప్పుడెట్లుండె తెలంగాణ ఇప్పుడెట్లుంది తెలంగాణ అందరం కలిసికట్టుగా ఐక్యతతో కష్టపడి యంపిగా కవితను బారీమెజారిటీతో గెలిపిద్దామన్నారు. మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుంచి యంపి కవితకు ఖచ్చితంగా మెజారిటీ ఇస్తాం అని అన్నారు. పినపాక మాజీఎమ్మెల్యే రేగ కాంతరావు మాట్లాడుతూ ప్రజలు తెలుసుకున్నారు.. బిఆర్ఎస్ కార్యకర్తలు తెలుసుకోవాలి.. ఎవరి బూతులో వాళ్ళు మెజారిటీ చూపించాలే అని అవతల క్యాండెట్ లు ఖాళీక్యాసెట్ లే మన..కవితమ్మ ఖచ్చితంగా గెలుస్తుందన్నారు. ఇల్లందు మాజీఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ కు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ కు గుణపాఠం నేర్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారు.. ఖచ్చితంగా కవితక్క గెలిచి తీరుతుందని ఖమ్మం పార్లమెంట్ కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఎవరి ఊరిలో వాళ్ళు మెజారిటీ చూపెట్టెందుకు కృషిచేద్దాం అని మన.. పౌరుషాన్ని చూపిద్దాం..రేవంత్ రెడ్డికి తెలిసిపోయింది.. ఆగస్టు వరకు ఉంటాడోలేదో అనే అనుమానం ఆయనకే వచ్చింది కవిత గెలుపు ఖరారు అయ్యిందని అంతా కలిసిపనిచేద్దాం.. కవితను భారీమెజారిటీతో గెలిపిద్దామన్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి మానుకోట కు ఒక్కరూపాయి ఇవ్వలేదని సోయిలేని ముఖ్యమంత్రి, సోయిలేని యంయల్ఏ లకు గుణపాఠం నేర్పుదాం అని మాయమాటలు నమ్మి మోస పోయారు. మేన ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ వస్తున్నారని ఆ..ఒక్కరోజు అందరూ గులాబీ దండులా కదిలి రావాలన్నారు. కవితమ్మ నామినేషన్ కు బిఆర్ఎస్ శ్రేణులు ఊహించని స్థాయిలో తరలి వచ్చినారని మీ అభిమానానికి ఆశ్చర్యపోతున్నామని ఆరంభం అదిరిపోయిందంటూ ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బిఆర్ఎస్ నాయకులు డిఎస్ రవిచంద్ర, మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, ముత్యం వెంకన్న, వివిధ నియోజకవర్గాల ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు వేసే విధానంపై వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన సదస్సు

అదనపు జాయింట్ కలెక్టర్ బిఎస్ లత

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అదనపు జాయింట్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ పార్టీల నాయకులకు పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేసే విధానం ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డు చూపెట్టి ఓటు వేసుకొని అవి ఈవిఎంలో ఓటు పడే వరకు చూసుకొని జాగ్రత్తలు పాటించాలని పలు రాజకీయ నాయకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటింగ్ శాతం ఎక్కడ అయితే తక్కువగా ఉందో ఆయా ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ఓటు శాతం పెంచాలని, ఎక్కువగా పోలింగ్ శాతం ఉందో అక్కడ మెయింటైన్ చేయాలని అన్నారు, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచే దిశగా వివిధ రాజకీయ నాయకుల కార్యక్రమాలను ఈ నెల 20 నుండి వచ్చే నెల 11 వరకు రోజువారీ కార్యక్రమాలను ప్రణాళికలతో నిర్వహించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవులు ఉన్నందున యువత తప్పలనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కార్యక్రమాలను రూపొందించి విస్తృత పరచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మాలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు,వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు.

# నేడు వరంగల్ కు సీఎం రాక..



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ లో నిర్వహిస్తున్న సీఎం సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు వర్ధన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎంఎంఆర్ గార్డెన్ లో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా వరంగల్ లో సాయంత్రం నిర్వహించే జన జాతర సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా వస్తున్నారు. ఈ సభకు వర్ధన్నపేట మండలం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున్న తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కౌన్సిలర్ సమ్మెట సుధీర్, దొమ్మటి మల్లికార్జున్, సిలివేరు శ్రీధర్ యాదవ్, తాళ్లపల్లి శ్రీను, ఐత సుధాకర్, కొండేటి సుధాకర్, కీమా నాయక్, నాను నాయక్, సమ్మయ్య, మరుపట్ల సాయికుమార్, ఏలియా, చంద్రమౌళి, కుమారస్వామి, జక్కి గోపాల్, విక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైనా నాంపల్లి గోపమ్మ 65 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం స్వర్గస్తులు కావడం జరిగింది వారి దశదిన కర్మ కార్యక్రమానికి సర్వేల్ BRS పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 100 కేజీ బియ్యం సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహం పేరుతో మోసం..

# రూ.1.80కోట్లు కొట్టేసిన నిందితుడు

విడోను వివాహం చేసుకుని అమెరికా తీసుకుని వెళ్తానని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేసిన నిందితుడిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఎపిలోని చిత్తూరు జిల్లా, పాకాల మండలం, మోగరాల పోస్టు, వలపల వారిపల్లికి చెందిన కొమ్మినేని వంశీచౌదరి అలియాస్ కృష్ణ వంశీ అలియాస్ కన్నయ్య నిరుద్యోగి. 2009లో డిగ్రీ డిస్‌కంటీన్యూ చేసిన నిందితుడు తర్వాత బెంగళూరుకు వెళ్లి అక్కడ గ్లాస్ కట్టర్‌గా ప్లయ్‌వూడ్ షాపులో పని చేస్తున్నాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేసిన నిందితుడు ఉద్యోగం కోసం వెతుకుతున్న వారిని టార్గెట్ చేసి మోసాలు చేస్తున్నాడు. ఓ నిరుద్యోగిని మోసం చేయడంతో కర్నాటక రాష్ట్రం, బెంగళూరులోని కోరమంగళ పోలీస్ స్టేషన్,చిత్తూరు జిల్లా పాకాల పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. క్రికెట్ బెట్టింగ్ తదితరాల వ్యసనాలకు బానిసగా మారిన నిందితుడు షాదీ.కామ్‌లో వివాహం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అందులోనే కొండాపూర్‌కు చెందిన భర్త చనిపోయిన మహిళ(35)ను చేసుకునేందుకు ఆసక్తి చూపాడు. ఆమెకు తాను గూగుల్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని చెప్పాడు, అంతే కాకుండా నకిలీ ఐడి కార్డును వారికి చూపించాడు. నిందితుడు బాధితురాలు,ఆమె తల్లిదండ్రులను నమ్మించేందుకు అమెరికా మొబైల్ నంబర్‌తో మాట్లాడేవాడు.

# భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం

- కేంద్రంలో మోడీ బలమైన ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు కోరా..
- మోడీ అంటే దేశ అభివృద్ధి.. మోడీ అంటే ధర్మ పరిరక్షణ.. మోడీ అంటే భారత దేశ ప్రజల విశ్వాసం
- కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్ పిలుపు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరో మారు బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీవెనలు ఉండాలంటూ కోరుకోవడం జరిగిందని విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరగబోవు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ చేస్తున్న సందర్భంగా చేపట్టిన రోడ్ షో కార్నర్ మీటింగ్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారత దేశ ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు, మరోమారు దేశ ప్రధానిగా చూసేందుకు దేశ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే ముందు మోడీ గ్యారెంటీ గా భావించి కమలం పువ్వు గుర్తుపై బటన్ నొక్కాలని పిలుపునిచ్చారు. మోడీ అంటే త్రీడి లాంటివారని. మోడీ అంటే భారత దేశ అభివృద్ధి, మోడీ అంటే మన దేశ ధర్మం, మోడీ అంటే భారతదేశ ప్రజల్లో విశ్వాసం అని కేంద్ర ప్రభుత్వం విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జయశంకర్ వివరించారు. జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలం చేకూర్చేందుకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న విద్యావంతుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరి ప్రకటించిన పథకాలన్నీ యధావిధిగా కొనసాగుతాయని, కిసాన్ యోజన పథకం కింద అన్నదాతలకు లబ్ధి చేకూర్చే విధంగా పథకాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. జి20 సదస్సులో కూడా పోచంపల్లి వస్త్రాలను విదేశీయులకు బహుమతిగా ఇవ్వడం జరిగిందని, పోచంపల్లి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించిందని ఆయన గుర్తు చేశారు.

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోడీని విమర్శించే స్థాయి లేదు
- రేవంత్ రెడ్డి మదమెక్కి రాజకీయాలు చేస్తున్నారు?
- రాజ్యసభ సభ్యుడు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పిలుపు

జరగబోయే ఎన్నికల్లో కర్రు కాల్చి రేవంత్ రెడ్డికి వాత పెట్టండి ప్రపంచం గర్వపడే నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని, అటువంటి మచ్చలేని నాయకుడిని మదమెక్కి రాజకీయాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి విమర్శించే స్థాయి లేదని మార్చేదిత పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీ విధానాలపై విమర్శిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎగిసిపడుతూ విమర్శించడం ఆయన స్థాయికి తగదని హిత పలికారు, సూర్యుడు పై రేవంత్ రెడ్డి ఉమ్మేస్తే అతని ముఖంపై పడుతుందని, జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు అనే ఆయుధంతో కర్రు కాల్చి వాతపెట్టి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టి భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా ఎగరవేయాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మదోన్మథ రాజకీయాల్లో చేస్తున్న ఎంఐఎం ఓవైసీ తో రేవంత్ రెడ్డి కొమ్ముకాస్తూ మత రాజకీయాలు చేస్తుంటే నరేంద్ర మోడీ సబ్ కా సాత్, సబ్కా వికాస్ పేరిట అభివృద్ధి పథంలో పోతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు చేయడం సహేతుకం కాదని విమర్శించారు. హనుమాన్ జయంతిని భువనగిరి హైదరాబాద్ చౌరస్తా నుండి సాయిబాబా గుడి వరకు భారీ రోడ్ షో నిర్వహించారు, డప్పు వాయిద్యాలతో రోడ్ షో కొనసాగింది. అడుగు అడుగున పాల్గొన్న కార్యకర్తలకు నీళ్ల పాకెట్ లు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బిజెపి ఫ్లో లీడర్ విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్, పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, లతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బిజెపి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్, కిసాన్ మోర్చా, ఏబీవీపీ వివిధ మూర్ఛలు సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-04-2024


# ఆంజనేయ ఆలయాలవద్ద అన్నదానాలు





టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ కేంద్రంతో పాటు మండల అన్నిగ్రామాలలో హనుమాన్ ఆలయాల వద్ద విడిసిలు, యువజన సంఘాలవారు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యాక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో ఆంజనేయ మందిరముంటే చాలు. అందంగ పూలతో, విద్యుత్ దీపాలతోఅందంగా అలంకరించారు. యువజన సంఘాలు,అలాగే గ్రామాల వీడీసీలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా శామియానాలు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు ఉదయము నుండి ఆంజనేయ ఆలయాలలో ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.కొన్ని చోట్ల యువకులు చందాలరూపంలో డబ్బులు పోగు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.మాక్లూర్ కేంద్రములో వీడీసీ, ఉట్టి కారక్రమంలో యువతకు 5111 రూపాయల ఉట్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో యువత పోటీపడి ఉత్సాహంగా పాల్గొన్నారు. చికిలి , వివిధ గ్రామాల హనుమాన్ మాలదారులు, మాల విరామణ కోసం, కొండ గట్టుకు బయలు దేరారు.

## హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**అనంతరం అన్నదానంలో పాల్గొన్న బండి రమేష్, గాలి బాలాజీ**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గంలోని పలు ఆలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గం లోని పలు ఆలయాలను దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో బేగంపేట్ డివిజన్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, బేగంపేట రమేష్, టోచర్, గంధం రాజు, ప్రకాష్, భరత్, అరుణ్, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ హనుమాన్ జయంతి వేడుకలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పవన సుతుడు శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్ బాయ్స్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట ముత్యాలమ్మ దేవాలయంలో పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఏంఏఎల్ ఎల్ ఏం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, టోచర్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతోత్సవాల్లో పాల్గొన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎల్ బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని గడ్డిఅన్నారం, చైతన్యపురి డివిజన్ లో నిర్వహించిన హనుమాన్ జయంతోత్సవ వేడుకల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య బంధాలను పెంపొందిస్తాయన్నారు. హిందువులు ఆరాధించే దైవం శ్రీరాముడని ఆయనకు నమ్మినబంటు హనుమంతుడు అన్నారు. హనుమంతుడి జయంతోత్సవాలను ఘనంగా జరుపుకుంటూ హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. భక్తులందరూ వాహనాల్లో హనుమంతుడి విగ్రహాలు చిత్రపటాలతో భారీ సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగ ఊరేగింపు చేపడుతూ రామనామ స్మరణతో గల్లీలు వీధులు మారుమోగుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, పారిజాత లక్ష్మరెడ్డి, ఆపన్న హస్తం ఫౌండేషన్ అధ్యక్షులు చీకోటి సాయి నిఖిత సంపత్, శివరాం గుప్తా, లక్ష్మీ ప్రసన్న, సుజాత, ఆకుల రమాకాంత్, ఉప్పల శివరామకృష్ణ, శాలిని , శ్యామ్ చరణ్ రెడ్డి, రంజిత్, కరుణశ్రీ, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక

**కాలనీ అభివృద్ధికి పాటుపడతాము**

**నూతన కార్యవర్గ అధ్యక్షులు సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక మంగళవారం జరిగింది. సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ , ఉపాధ్యక్షులుగా మురళీ కృష్ణ మోహన్,, లింగారెడ్డి , రఘుపతి రావు, ప్రధాన కార్యదర్శిగా స్వరూప , నిర్వహక కార్యదర్శిగా హన్మంతరావు , కోశాధికారిగా శ్రీనివాస్రావు, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్ , శ్రీధర్, కిషోర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్రెడ్డి, చిన్న కొండయ్య, హన్మంతరావు, శ్రీధర్, శ్యామలరావు, వినోద్ , రామకోటేశ్వర్రావు, లావణ్య, గోపాల్లు ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధికి పాటుపడతామని నూతన కార్యవర్గ అధ్యక్షులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సంఘ ప్రతినిధులను కాలనీ వాసులు అభినందించారు...

## వేసవి సెలవుల కోసం కూకట్పల్లిలో అతిపెద్ద మెరిన్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ప్రారంభం

**ముఖ్యంగా మొదటి సారి ప్రత్యేక ఆకర్షణ గా స్కూబా డ్రైవింగ్ ప్రదర్శన..**

**చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణ**





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వేసవి సెలవుల్లో చిన్నారులతో పాటు పెద్దలను కనువిందు చేసేలా కూకట్పల్లి హెచ్ఎండిఏ గ్రౌండ్ లో మెరైన్ ఎక్స్పో కొలువుదిరింది. బుధవారం ఈ ఎక్స్పో ను అట్టహాసంగా ప్రారంభిస్తామని నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్స్ పో వివరాలను ఆయన వెల్లడించారు. సుమారు 8 ఎకరాల పరిధిలో అద్భుతమైన హంగులతో ఈ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రపంచంలోని అన్ని రకాల చేపలతో కూడిన ఎక్వేరియం సందర్శకులను సంభ్రమాశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా స్కూబ్ డ్రైవింగ్ చిన్నారులను మరింత ఆకట్టుకుంటుందని చెప్పారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మహానగర ప్రజలకు అద్భుతమైన కాలక్షేపం లభిస్తుందన్నారు. ఎక్స్ పో లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు రూపొందించిన వస్త్రాలు, చేతి వృత్తిదారులు తయారుచేసిన ఆభరణాలు వస్తువులను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు..

## ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి భూమయ్య వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వంగూరి భూమయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 42 సంవత్సరాలు వివిధ హోదాలో పనిచేశారు. ఆయన పరమపదించి నాలుగు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన కుమారులు నల్గవ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. వారిలో పెద్ద కుమారుడు టైమ్స్ వార్త రిపోర్టర్ వెంకటేష్ కుమార్, తిరుపతి కుమార్, సంతోష్ కోడలు వరలక్ష్మి, భార్గవి, భానుప్రియ, మనుమలు సాయి చరణ్, మనవరాలు ప్రవళిక ,అనూష, భవ్య, భవిష్య నివాళులర్పించారు.

## వైభవంగా రేణుక దేవి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూరు




మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండగ నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో కళ్యాణం చేశారు. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఆన్లైన్ రిపోర్టులను పంపిణీ డీఈఓ దుర్గాప్రసాద్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని , బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతీ టీచర్ కృషి చేయాలని డీఈఓ దుర్గాప్రసాద్ సూచించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఉర్దూమీడియం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను మంగళవారం డీఈఓ దుర్గా ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న ఆన్లైన్ ప్రోగ్రెస్ రిపోర్టుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పదిలో ఈసంవత్సరం నూటికి నూరు శాతం ఫలితాలు రావడానికి అందరం కలిసికట్టుగా కృషి చేశామని, నూరుశాతం విద్యార్థులు ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు చిత్ర పరిశ్రమ సమక్షంలో అత్యంత వైభవంగా డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్

దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా మే 4వ తేదీని డైరెక్టర్స్ డే ఈవెంట్ ఘనంగా నిర్వహించ బోతున్నట్లు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే ఈవెంట్ను గ్రాండ్ గా జరపనున్నారు. ఈ ఈవెంట్ వివరాలను సోమవారం సాయంత్రం నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్, డైరెక్టర్స్ డే ఈవెంట్ లోగోను ఆవిష్కరించారు. 'డైరెక్టర్స్ డేను ఇప్పటిదాకా మామూలుగా నిర్వహిస్తూ వచ్చాం. కానీ ఈసారి డైరెక్టర్స్ అసోసియేషన్కు కొత్త కమిటీ వచ్చాక చాలా గ్రాండ్గా నిర్వహించాలని ప్లాన్ చేశాం. మన స్టార్స్, దర్శకుల సంఘం కుటుంబ సభ్యులతో పాటు వేలాది మంది ప్రేక్షకుల సమక్షంలో ఈ ఈవెంట్ చేస్తున్నాం' అని తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సాయి రాజేశ్ తెలిపారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, 'ఈ అసోసియేషన్లో గతంలోకి ఇప్పటికీ తేడా కనిపిస్తోంది. నాలుగు గోడల మధ్యలో మనం ఇన్నాళ్లూ డైరెక్టర్స్ డే జరుపుకున్నాం. ఇప్పుడు ఘనంగా చేసుకోబోతున్నాం. ఈ వేడుకలతో మన దర్శకుల సంఘం గొప్పదనాన్ని దేశమంతా చాటి చెప్పాలి' అని తెలిపారు. 'డైరెక్టర్స్ డే నిర్వహణ అనేది మన అసోసియేషన్ తరపున ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి దర్శకుల సంఘం సత్తా చాటేలా డైరెక్టర్స్ డే వేడుకలు ఉండబోతున్నాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
24-04-2024
7

## పేద ప్రజలకు అఫ్జల్ మెహంది చేయూత.. అభినందనీయం

మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:



జహీరాబాద్ లో అఫ్జల్ మెహందీ, కుటుంబ సభ్యులు ప్రతినెలా తన సొంత నిధులతో నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు చేయూతనిస్తూ తనకు తోచిన సహాయంతో పెన్షన్ అందిస్తున్న తీరును, మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రశేఖర్ వారిని అభినందించారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హర్షద్ అలీ, ఖాజామీయా, మహమ్మద్ ఖదీర్, రాజు, మహమ్మద్ హాజీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా బీజెవైఎం అధికార ప్రతినిధిగా బరుపాటి శ్రీకాంత్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

హనుమకొండ జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా బరుపాటి శ్రీకాంత్ ను నియమిస్తున్నట్లు హనుమ కొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం రావు పద్మ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్స రాలుగా బిజెపి పార్టీలో ఉంటూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బరుపాటి శ్రీకాంత్ ను బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా, బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షునిగా తీగల భరత్ గౌడ్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బరుపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ అభివృద్ధికి, ఆశయాలను, లక్ష్యాల కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి భాధ్యతలను తనకు అప్పగించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కంకటి హరీష్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డీకే అరుణతో మాకు పోటీ లేదు

(మొదటి పేజీ తరువాయి)..

రాస్తూ పిచ్చి పిచ్చి చేష్టలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ పదేండ్లు తెలంగాణకు ఏమీ చేయలేదన్నారు. అందుకే సమాజంలో విభజన తెచ్చి లబ్ది పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిస్తే.. ఆయనను మోడీ కాళ్ల కింద పెట్టడం ఖాయమని బిజినేపల్లి సభలో రేవంత్ అన్నారు. దొరల గడీలకు వ్యతిరేకంగా మాట్లాడి.. నియంతృత్వ విధానాలపై పోరాడి, గురుకుల ముఖ్య కార్యదర్శి పదవికి రాజీనామా చేసి.. బీఎస్పీలోకి.. ఆ తర్వాత బీఆర్ఎస్ చెంతకు ఎందుకు చేరారని ప్రశ్నించారు. ఏ లక్ష్యంతో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారో.. అది బీఆర్ఎస్‌లో ఎన్నటికీ నెరవేరదన్నారు. ఏబీసీడీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో పట్టుబడితే మార్షల్స్ చేత గెంటేయించిన కేసీఆర్ వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. బీజేపీ నుంచి తలపడుతున్న భరత్ ప్రసాద్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఎంత పెద్ద దోమ అయినా ఏనుగు తొండానికి సరిపడదన్నారు.

### కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య శక్తుల బలంతో మల్లు గెలుపు

నాగర్ కర్నూల్‌లో కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య శక్తుల బలంతో మల్లు రవి గెలవడం ఖాయమని సీఎం అన్నారు. 120 రోజుల కాలంలోనే ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలను నెరవేర్చి ప్రజల దీవెనలు పొందుతున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రెండు లక్షల రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య బీమా తదితర అనేక కార్యక్రమాలు అమలు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశీర్వదించి.. రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాయకులు రాజేష్‌రెడ్డి, రవీందర్ నాయక్, సతీష్ మాదిగ సరిత, తిరుపతయ్య, ఓబేదుల కొత్వాల్, మన్నెమ్మ పాల్గొన్నారు.

## ఈదురు గాలులకే.. కుప్పకూలిన వంతెన

(మొదటి పేజీ తరువాయి)..

పట్టడంతో గట్టర్లు ఒకవైపు వంగిపోయాయి. నిర్మాణం పనుల్లో అలసత్వంతోనే ఈ వంతెన కూలినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతంగా నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఇదిలావుండగా, ఈ ఘటనపై మంత్రి శ్రీధర్‌బాబు తీవ్రంగా స్పందించారు. మహాముత్తారంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మానేరు వాగుపై కూలిన వంతెన ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఘటనపై విచారణకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు హనుమాన్ ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంతో పాటు కుర్ణపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. యువకులు కాషాయ జండాలను చేత బట్టుకొని డీజే లతో గ్రామంలోని వీధుల గుండా బయలుదేరి శోభయాత్రలు నిర్వహించారు. అలాగే జాన్కంపేట్, ఠాణాకలాన్, కుర్నాపల్లి, మంగల్ పహాడ్, పోచారం అంబం, జైతాపూర్, ఏఆర్పీక్యాంప్, ధర్మారం, వడ్డేపల్లి తదితర గ్రామాల్లో హనుమాన్ ఆలయాల వద్ద భక్తుల తాకిడి కొనసాగింది. పలు ఆలయాల్లో ఆంజనేయ స్వామికి పల పంచామృత అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదం అందజేసి అన్నదానం నిర్వహించారు. జాన్కంపేట్ గ్రామ శివారులో సీటీసీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు...



అలాగే దివ్య సంజీవని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయాగ్రామాల మాజీ సర్పంచులు దివ్య సంజీవని హనుమాన్ ఆలయం. ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు జయంతి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తైవాన్‌లో భూ ప్రకంపనలు

తైవాన్ లోని పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారు జాము వరకు పదుల సంఖ్యలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. వీటిలో ఒకటి అత్యధికంగా రిక్టర్ స్కేలుపై 6.3తీవ్రతగా హుయాలియన్ నగరం సమీపాన 10.7 కిమీ లోతులో నమోదయ్యింది. ఇక్కడ ఫుల్ హెూటల్ పాక్షికంగా దెబ్బతింది. దీంతో రాత్రంతా ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయంగా గడిపారు. అయితే స్వల్పనష్టం తప్ప ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు ప్రకటించారు. అత్యల్ప జనాభా కలిగిన గ్రామీణ ప్రాంతం హువాలియన్‌లో ఏప్రిల్ 3న 7.2 తీవ్రతతోభారీ భూకంపం సంభవించి కనీసం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి ఈ 20 రోజుల్లో అక్కడ వెయ్యిసార్లు భూ ప్రకంపనలు నమోదయ్యాయి. రాజధాని తైపీతోసహా తైవాన్ తూర్పు, పశ్చిమ , ఉత్తర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కొనసాగాయని అధికారులు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన భూకంపాలు సుమారు 180 వరకు ఉంటాయని తైవాన్ సెంట్రల్ వెదర్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. హుయాలియన్‌లో చుట్టుపక్కల ప్రాంతాల్లో స్కూళ్లు, ఆఫీస్‌లు మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది.



## బిఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కవు

(మొదటి పేజీ తరువాయి)..



మతాల మధ్య చిచ్చుపెట్టి బిజెపి రాజకీయం చేస్తోందని ఆరోపించారు. నల్గొండ జిల్లాను భ్రష్టుపట్టించిన సంస్కారహీనుడు జగదీష్ రెడ్డి గురించి ఇక మాట్లాడనని, ఆయన గురించి మాట్లాడి తన స్థాయిని దిగజార్చుకోనన్నారు.కెసిఆర్ ఉమ్మడి నల్గొండ జిల్లాను సర్వనాశనం చేశారని, జిల్లా అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. కెసిఆర్ వల్లనే నేడు జిల్లాకు కరువు వచ్చిందని, నీటి పంపకాల విషయంలో ఆంధ్రా సిఎం జగన్, కెసిఆర్ లాలూచీ పడ్డారన్నారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోందని, రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డితో తామంతా రాష్ట్ర అభివృద్ధి కోసం టీం వర్క్‌గా పని చేస్తున్నామన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారని, నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీతో తమ పార్టీ నల్లగొండ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్, కవితలకు కస్టడీ పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)..

ఈ వార్త ఎంతో ఆనందం కలిగించిందని ప్రకటించింది. ఎయిమ్స్ వైద్యుల సూచన మేరకు కేజ్రీవాల్‌కు లో-డోస్ ఇన్సులిన్ రెండు యూనిట్లు ఇచ్చినట్టు తీహార్ జైలు అధికారులు వెల్లడించారు.

## చెపాక్‌లో చెన్నైకు షాక్

### భారీ శతకంతో చెలరేగిన స్టొయినిస్

చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో లక్నో గెలుపు

గైక్వాడ్ సెంచరీ వృధా



**చెన్నై:** చెపాక్ స్టేడియంలో ఎదురులేని చెన్నైకు లక్నో జట్టు చెక్ పెట్టింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో బ్యాటర్ మార్కస్ స్టొయినీస్(124నాటౌట్‌బీ 63బంతుల్లో 13ఫోర్లు, 6సిక్సర్లు) ఒంటిచేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు కెప్టెన్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అజేయ శతకానికి తోడు.. శివమ్ దూబె అర్ధసెంచరీలతో మెరవడంతో సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ 210పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో ఓపెనర్లు డికాక్(0), కెఎల్ రాహుల్(16) నిరాశపరిచినా.. స్టొయినీస్ (124నాటౌట్) అజేయ శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. చివర్లో పూరణ్ (34), హుడా(17నాటౌట్) స్టొయినీస్‌కు సహకరించారు. దీంతో లక్నో జట్టు 19.3ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 213పరుగులు చేసి సంచలన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టొయినీస్‌కు లభించింది. తొలుత చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(108నాటౌట్)సెంచరీతో చెలరేగగా.. సిక్సర్ల శివం దూబే(66) తన తరహాలో రెచ్చిపోయాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకు టాపార్డర్ విఫలమైనా.. గైక్వాడ్ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రవీంద్ర జడేజా(16)తో మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించిన గైక్వాడ్.. దూబే కలిసి చెన్నై స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సీజన్‌లో ఓపెనింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న చెన్నైకి లక్నో పేసర్ హెన్రీ ఆదిలోనే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే ఆఖరి బంతికి అజింక్యా రహానే(1)ను ఔట్ చేశాడు. 4పరుగులకే తొలి వికెట్ కోల్పోయిన చెన్నై.. డారిల్ మిచెల్(11) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. అయితే.. మొహ్సిన్ ఖాన్ ఓవర్‌లో జడేజా స్లో డెలివరీని అంచనా వేయలేక వికెట్ పారుసుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే అండతో గైక్వాడ్ మరింత చెలరేగి ఆడాడు. వీళ్లిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో చెన్నై స్కోర్ 150 దాటింది. యశ్ ఠాకూర్ ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ బాదిన రుతురాజ్ ఐపిఎల్ రెండో సెంచరీని పూర్తి చేసుకు న్నాడు. ఇక మొహ్సిన్ ఖాన్ వేసిన 19వ ఓవర్లో దూబే సిక్సర్‌తో అర్ధసెం చరీని పూర్తి చేసుకున్నాడు. వీళ్లిద్దరూ నాల్గో వికెట్‌కు 104 పరుగులు జోడించడంతో చెన్నై జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి 4వికెట్లు నష్టపోయి 210పరు గుల భారీస్కోర్ నమోదు చేసిం ది. లక్నో బౌలర్లు హెన్రీ, మొహిసిన్ ఖాన్, యశ్ ఠాకూర్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066